విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
శుక్రవారం 08 ఆగష్టు 2025



# చేనేత రంగాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం

- చేనేత సోదరులకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తాం
- వారసత్వ రంగమైన చేనేతను అభివృద్ధి చేయడమే లక్ష్యం.
- ధర్మవరం చేనేతకు మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ - త్వరలో భూమి పూజ.- మంత్రి సత్యకుమార్
- భారత సంస్కృతి ప్రతీకగా చేనేత రంగం: కలెక్టర్ టి.ఎస్. చేతన్
- ఆధునిక మార్కెటింగ్, శిక్షణతో చేనేతను ముందుకు తీసుకెళ్లాలి - కలెక్టర్ టి.ఎస్. చేతన్.
- నేతన్న నేస్తం కింద అర్హులకు రూ.25 వేలు.
- చిప్ జాకార్డ్ లాంటి ఆధునిక పద్ధతుల ప్రోత్సాహమే మార్గం- పరిటాల శ్రీరామ్.
- చేనేతలు బాగుంటేనే ధర్మవరం బాగుంటుంది
- చేనేత కార్మికుల సమస్యలపై చిత్తశుద్ధితో స్పందిస్తున్న కూటమి ప్రభుత్వం- మధుసూదన్ రెడ్డి.



ధర్మవరం, ఆగష్టు 7 (అనంత ప్రభ)

వారసత్వ సంపదగా నిలిచిన చేనేత రంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఆరోగ్య సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ..లు సంయుక్తంగా పేర్కొన్నారు

గురువారం కదిరి గేటు వద్ద ఉన్న నేతన్న విగ్రహం సమీపంలో 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య, సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్..లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ...చేనేత కేవలం జీవనోపాధి మాత్రమే కాకుండా మన సంస్కృతికి, మన ప్రత్యేకతకు నిదర్శనమన్నారు. ఇటువంటి గొప్ప రంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా చేనేత రంగాన్ని కేంద్ర స్థాయిలో గుర్తించి, 2015, ఆగష్టు 7వ తేదీన చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జాతీయ చేనేత దినోత్సవంగా పాటించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో, ఈ రోజు 11వ జాతీయ చేనేత దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించుకుంటున్నామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రజలకు అందిస్తోందన్నారు. పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్న క్యాంటీన్లు వంటి పథకాలు ప్రజలకు నేరుగా లాభం చేకూర్చుతున్నాయని వివరించారు. చేనేత మగ్గాల కోసం 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందించేందుకు నిన్ననే (బుధవారం) కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

ప్రభుత్వం ప్రతి అర్హులైన చేనేత కుటుంబానికి నేరుగా రూ.25,000లు చెల్లిస్తుందని చెప్పారు. అలాగే జీఎస్టీ భారం నుంచి చేనేతలను విముక్తం చేయాలని నిర్ణయించి, 5% జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు

రా మెటీరియల్ సప్లై స్కీమ్ కింద గత ఆర్థిక సంవత్సరంలో రూ.164 కోట్లు చెల్లించగా, అందులో రూ.25 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించినట్టు వెల్లడించారు. అలాగే మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను ధర్మవరంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఈ క్రమంలో మార్కెట్ యార్డులో 10 ఎకరాల స్థలాన్ని గుర్తించి, త్వరలో భూమిపూజ నిర్వహించనున్నట్టు తెలిపారు. ధర్మవరం పట్టణంలో నీటి సమస్యలు, అధిక లోడ్ సమస్యలపై చర్యలు తీసుకుంటూ, విద్యుత్ శాఖతో సంప్రదించి ప్రత్యేకంగా డిమ్యత్ ప్రాజెక్టుకు అనుమతి పొందే దిశగా కృషి జరుగుతోందన్నారు. ఇది పూర్తయితే ధర్మవరంలో మగ్గాలకు ఎటువంటి విద్యుత్ లోపం ఉండదన్నారు.

వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కింద ధర్మవరం చేనేతకు లభించిన కేంద్ర ప్రభుత్వం అవార్డు మన జిల్లాకు గర్వకారణమన్నారు. ప్రభుత్వం అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ధర్మవరం చేనేతను మరింత స్థాయిలో నిలబెట్టేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉండబోతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ... చేనేత కేవలం జీవనోపాధి కాదు, భారత సంస్కృతిని ప్రతిభింభించే ప్రతీక లాంటి వృత్తి అని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత రంగం అత్యధిక జనాభాకు ఉపాధి కల్పిస్తు దేశంలోని మొత్తం వస్త్ర ఉత్పత్తిలో 19% భాగస్వామ్యం కలిగియున్నది ప్రపంచం అన్ని రంగాల్లో వేగంగా మారుతున్న నేపథ్యంలో చేనేత రంగం కూడా సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి అనేక కష్టాలు పడే వారని, నేడు ఆన్‌లైన్ మార్కెట్లు, డిజిటల్ పోర్టల్స్, ప్రభుత్వ వేదికలు వంటి అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ మార్పులను అంగీకరించి, తరం నుండి తరం వరకు నైపుణ్యాన్ని కొనసాగించడమే కాకుండా, ఆదాయాన్ని పెంపొందించే దిశగా చేనేత కుటుంబాలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన "వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్" పథకం కింద శ్రీ సత్యసాయి జిల్లా తరఫున ధర్మవరం చేనేతకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం గర్వకారణమని తెలిపారు. ఇది జిల్లాలోని ప్రతి చేనేత కార్మికునికి దక్కిన గౌరవంగా భావించాలన్నారు.

జిల్లాలోని చేనేత కుటుంబాలకు అవసరమైన మద్దతును అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు. ఉత్పత్తుల నాణ్యత, మార్కెటింగ్ సామర్థ్యం, ఆధునికీకరణ, శిక్షణ వంటి అంశాల్లో అవసరమైన సహాయాన్ని అందించేందుకు సంబంధిత శాఖలను సమన్వయం చేస్తామని కలెక్టర్ తెలిపారు. 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా "చేనేత డిజైనింగ్" నందు జాతీయ అవార్డ్ అందుకున్న జిల్లా చేనేత డిజైనర్ జే.నాగరాజు ను మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్..లు అభినందించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిటాల శ్రీరామ్ %–

%అర్హత ఉన్న ప్రతి చేనేత కార్మికునికి నేతన్న నేస్తం పథకం కింద త్వరలో రూ.25 వేలు సాయం అందనుంది. ఇది ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయం. మగ్గం ఉన్న ప్రతి ఇంటికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలనే నిర్ణయాన్ని కూడా ప్రభుత్వం తీసుకుంది.

7లో

## ఆర్డీటీని కాపాడుకోవడమే మన లక్ష్యం,ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి

కూడేరు, ఆగష్టు 7 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణం నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆర్డిటి కాపాడుకుందాం అంటు పెద్ద ఎత్తున మహిళలతో కలిసి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ ని నిర్వహించన అనంతరం డిప్యూటీ తాసిల్దార్ ఉదయ భాస్కర్ కు ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ ను కాపాడాలంటూ పేద ప్రజల యొక్క వినతిని ప్రభుత్వానికి నివేదించాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ పేద ప్రజలు కల్పతరువు ఆర్డిటిని కాపాడుకోవడమే మన లక్ష్యం కావాలని ఆర్డీటీ పరిరక్షణ సమితి జేఏసీ సాకే హరి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రిజిస్ట్రేషన్ ను వెంటనే కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేయాలని ఆర్డిటిని కాపాడుకుందాం నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులు ఎమ్మార్పీఎస్ లక్ష్మన్న,లత్తవరం చంద్రశేఖర్,కరుట్లపల్లి రమణ,జయపురం సంజీవ రాయుడు,మారెన్న,అభిరామ్ మాట్లాడుతూ ఆర్డీటి జిల్లా నుండి తరలిపోతే పేదల బతుకుల్లో చీకట్లు అలుముకుంటాయన్నారు. ఇప్పటికే 4 లక్షల 71, వేల మంది కి పైగా ప్రత్యక్షంగా లబ్ధి పొందారని లక్ష దాకా గృహాలు నిర్మించుకోగా వ్యవసాయ,ఉపాధి,క్రీడా రంగాలలో ఆర్డీటి చేసిన సేవలు అమోఘమన్నారు. నిరంతరం పేద ప్రజల మన్ననలు పొందుతున్న ఫాదర్ విన్సెంట్ పెర్రర్ స్థాపించిన ఆర్డీటికి కేంద్రంలో ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కాకుండా అడ్డుకోవడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వ




పరిపాలనకు ప్రత్యామ్నాయంగా విద్య,వైద్య రంగాలలో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పేదలకు సాయం చేసిందన్నారు. ఎస్సీ,ఎస్టీలను ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో అభివృద్ధి పరచడానికి ఆర్డీటి కృషి మరవరానిదన్నారు. ఘన చరిత్ర కలిగిన ఆర్డీటిని కాపాడుకోవడానికి కలిసికట్టుగా ఐక్య ఉద్యమాలు చేయడానికి ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ముత్యాలు, అంజి,సుబ్బన్న,లక్ష్మీదేవి,అక్కమ్మ, యశోదమ్మ,లలిత తదితరులు పాల్గొన్నారు

## నేమకల్లు పుణ్యక్షేత్రం సాక్షిగా వివక్షత..!

అనంతపురం, ఆగష్టు 7 (అనంత ప్రభ)


బ్రిటిష్ పాలన అంతమై దేశాన్ని ప్రజాస్వామ్య దేశంగా వివక్షతకు, మత కలహాలు లేకుండా రాజ్యాంగ పరిధిలో సమాన హక్కులు చట్టాలను రూపొందించారు. కానీ అనంత జిల్లాలో బొమ్మనహాల్ మండలం, నేమకల్లు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం నేమకల్లు ఆంజనేయస్వామి వెలసిన గ్రామంలో వివక్షత, రాచరికం జీవంతో ఉందనే చెప్పవచ్చని ఆయన ఓ ప్రకటనలో అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సదరు నేమకల్లు గ్రామంలో బలహీన వర్గాలు, సామాన్య.. ఉన్నత వర్గాలు నివాసం ఉంటున్నారు. అయితే దేశంలో స్వేచ్ఛ సమానత్వం హక్కులను పరిగణించి దేశ ప్రధాత, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్మరించుకోవడం, పునికి పుచ్చుకోవడం అందరి బాధ్యతగా ప్రజలు భావిస్తారు. అయినా నేమకల్లు ఆంజనేయస్వామి వెలసిన నేమకల్లు గ్రామంలో దళితవాడలో ఎవరికి సంబంధంలేని, స్వచ్ఛమైన ప్రభుత్వ స్థలం సర్వే నంబర్ 212 లో అంబేద్కర్ స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలంటే అడుగడుగున స్థానిక గుర్తింపు కలిగిన సామాజిక వర్గం వారు ఆటంకాలు కల్పిస్తూ.. సదరు ప్రభుత్వ స్థలంలో చికెన్ సెంటర్, మరికొంత భాగం కబ్జా చేసి ఇంటి నిర్మాణాన్ని ఏర్పాటు




చేశారని గ్రామ దళితులు, పలువురు ఆవేదన వ్యక్తం చేసున్నారన్నారు.

ఇదే విషయం పై స్థానిక నియోజకవర్గ ప్రజాప్రతినిధిని, సంబంధిత తహసిల్దార్ ను ఎన్నో మార్లు విన్నవించిన, వారు తూతూ మంత్రంగా స్పందిస్తూ.. ఒకరికొకరు కేవలం సదరు సమస్యను పరిష్కరించాలని, పరిష్కరిస్తామని మాటలకు, ఫోటోలకే పరిమితమయ్యారని గ్రామ దళితులు, పలువురు ఆశ్రయం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనను చూస్తే ఎంతో ప్రసిద్ధిగాంచిన నెమకల్లు ఆంజనేయ స్వామి సాక్షిగా నెమకల్లు గ్రామంలో వివక్షత చూపడం పై వారు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ.. అంబేద్కర్ స్మారక చిహ్నన్ని వెంటనే ఏర్పాటు చేయించాలని కోరారు. మరిన్ని వివరాలతో మరొకతనంతో పాఠకుల ముందుకు

## చేనేత కార్మికులను సన్మానించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి





యాడికి, ఆగష్టు 7 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం భవనంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి చేనేత కార్మికులను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ నేత పనిలో చేనేత కార్మికుల పనితనం ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిందని, చేనేత కార్మికులకు ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే చేనేత శాఖా మంత్రితో ప్రత్యేకంగా మాట్లాడి చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ధర్మవరములో చేనేత రంగం ఎలాగైతే ముందుకు వెళుతున్నదో యాడికికి కూడా అలాంటి వైభవం వుండాలని, ఒక చేనేత హబ్బుగా పేరు తేవాలని అన్నారు. అందరూ వ్యక్తిగత సమస్యలు నాతో చెబుతున్నారు తప్ప నేను కలిసిన వందమందిలో ఎవరో ఒకరు ఒక మీటింగ్ పెట్టుకొని చేనేత కార్మికుల సమస్యలు తీర్చాలని చెప్పారు. ఒక మీటింగ్ పెట్టుకుని ఏదైతే చేయగలుగుతామో అది కచ్చితంగా చేస్తాం అని శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ప్రతాపరెడ్డి, ఎంపీడీవో వీర్రాజు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ, సిఐ ఈరన్న, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, పరిమి చరణ్, విశ్వనాథ్, గుండా నారాయణస్వామి, రవికుమార్ రెడ్డి, తిరంపురం నీలకంఠ, దడియాల ఆది, నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, వెలిగండ్ల ఆదినారాయణ, చాంద్ బాషా, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిగా సింగనమలకు వాసికి చోటు
## జిల్లా సహాయ కార్యదర్శిగా రాచేపల్లి సూర్య ప్రకాష్ ఎన్నిక

శింగనమల, ఆగష్టు 7 (అనంత ప్రభ)

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 33 వ జిల్లా ప్లీనరీ సమావేశాలు సింగనమల మండల కేంద్రంలో జరిగాయి. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరానికి ఓసారి జరిగే ఈ పిన్నరి సమావేశాల్లో గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకుంటారు. అలాగే జిల్లా కమిటీకి సంబంధించి మార్పులు చేర్పులు చోటు చేసుకుంటాయి. ప్రస్తుతం నాలుగు ఐదు తేదీలలో జరూపుకున్నారు.


ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శిగా రాచేపల్లి సూర్యప్రకాష్

సింగనమల మండలం రాచేపల్లి గ్రామానికి చెందిన సూర్య ప్రకాష్ వెనుకబడిన సింగనమల నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ అనేక ఉద్యమాలు నిర్వహించారు. సింగనమల మండల కేంద్రంలో బాలికల సంక్షేమ హాస్టల్ కోసం, మధ్యాహ్న భోజన పథకాన్ని జూనియర్ కళాశాలలో అమలు చేయాలని నిర్విరామంగా కృషి చేశారు. ఈ కృషి ఫలితంగా కార్యకర్త స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగి




జిల్లా సహాయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. విద్యార్థి ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించాలని సింగనమల నియోజకవర్గం ప్రజలు ఆకాంక్షించారు. దాదాపు సింగనమల ప్రాంతం నుండి ఒకేసారి ఇద్దరు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగా సహాయ కార్యదర్శులుగా ఎన్నికవ్వడం మొదటిసారి అని అన్నారు. వారు మాట్లాడుతూ జిల్లాలోనూ మరియు వెనుకబడిన సింగనమల ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధి కోసం నిర్విరామంగా కృషి చేస్తూ ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను నిరంతరం ఉద్యమ రూపంలో వ్యతిరేకిస్తామన్నారు.

## రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమము



యాడికి, ఆగష్టు 7 (అనంత ప్రభ)

రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమము

యాడికి ఆగష్టు 7(అనంత ప్రభ ) తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు యాడికి మండలము రామరాజుపల్లె గ్రామంలో జిల్లా బీసీ విభాగం కార్యదర్శి తలారి నాగేష్ ఆధ్వర్యంలో రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు ఉపేంద్ర గౌడ్, జగదీశ్వర్ నాయుడు, ప్రసాద్, మూలా రవికుమార్, మల్లికార్జున, విశ్వనాథ్, జిలాన్ భాష, మాజీ స్టోర్ డీలర్ రషీద్, మూలా హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



యాడికి, ఆగష్టు 7 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని నంబర్ ఫోర్ ప్రాథమిక పాఠశాలను తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులన్నీ పరిశీలించి విద్యార్థులతో కలిసిమెలిసి పాఠశాలలోని సదుపాయాల గురించి బోధన ఏ విధంగా కొనసాగుతున్నది అని విద్యార్థులతో చర్చించి, బాగా కష్టపడి చదువుకొని మంచి పేరు తెచ్చుకోవాలని విద్యార్థులను కోరారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాలలోని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ఆవరణంలో నూతనంగా ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న విగ్రహ దాత జూటూరు అబ్దుల్ రజాక్ ని ఎమ్మెల్యే అభినందించారు

## తూట్రాళ్లపల్లె గ్రామంలో రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం



యాడికి, ఆగష్టు 7 (అనంత ప్రభ)

యాడికి మండలం తూట్రాళ్లపల్లె గ్రామంలో తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని యాడికి వైసీపీ మండల కన్వీనర్, గ్రామ సర్పంచ్ సంజీవ రాయుడు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి రీ కాల్ మేనిఫెస్టో చంద్రబాబు కార్యక్రమాన్ని క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి, ముత్యాల్ రెడ్డి, సుధాకర్, చిన్న రంగస్వామి, గురువిరెడ్డి, రామాంజనేయులు, వెంకటేష్, శేఖర్, గుర్రప్ప, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు

## యువనేత ప్రణయ్ రెడ్డి పెళ్లి పత్రికలను పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు



కూడేరు, ఆగష్టు 7 (అనంత ప్రభ)

కుడేరు మండలం మరుట్ల 2 వ కాలనీ మరియు అంగరంగ లో యువ నేత ప్రణయ్ రెడ్డి వివాహ శుభలేఖలను వైసీపీ నాయకులు ఇల్లు ఇల్లు తిరుగుతూ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు బయప రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ నాయుడు,నీలకంఠా రెడ్డి,నాగరాజు,రాజు,మాజీ ఎంపీటీసీ వెంకటేశ్,మిడ్డీ ఎర్రిస్వామి, మిడ్డీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొండలు గుట్టలు తొలగించి సుందరంగా తయారవుతున్న రహదారి



ఉరవకొండ, ఆగష్టు 7 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల... మేరకు హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ నిర్మాణ బృందం వారు.... బోధపాటి గోవిందప్ప, కొర్రపాటి మల్లికార్జున, కళ్యాల గురు ప్రసాద్, ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం(కొండ) మీదకు రహదారి నిర్మాణం కొరకు ప్రారంభించిన పనులను ఎనిమిదవ రోజు గురువారం పర్యవేక్షించారు, కొండలు గుట్టలు తొలగించడంతో రహదారి సుందరంగా కనిపిస్తుంది.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు మెంబర్లు, టిడిపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## రీకాల్ మేనిఫెస్టో కార్యక్రమంలో పాల్గొన్న బొంబాయి రమేష్ నాయుడు



యాడికి, ఆగష్టు 7 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో రీకాల్ మేనిఫెస్టో కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు బొంబాయి రమేష్ నాయుడు వైసిపి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొంబాయి రమేష్ నాయుడు కాలనీలోని ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ లోని పథకాలన్నీ అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటూ, క్యూ అర్ కోడ్ ద్వారా ప్రజలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యులు వెంకటనాయుడు, అవుకు నాగరాజు, వార్డ్ సభ్యులు గజ్జి బాలపెద్దయ్య, పేరం పరమేశ్వర్ రెడ్డి, మేకల రామచంద్ర, దాసరి శ్రీధర్ మరియు వైసీపీ నాయకులు చిట్టెంరెడ్డి బాల్ రెడ్డి, గజ్జి రాముడు, గుర్రాల శివయ్య, ఆకుల రమేష్ యాదవ్, చిన్నరాముడు, కంబగిరి, రంగనాయకులు, రాజా రెడ్డి, నరసింహులు, చందా శ్రీనివాసులు, పుల్లయ్య, చాంద్ బాషా, పొంతల హరీష్, రమణ, బాషా తదితర వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

## సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు శివన్నకు తుది వీడ్కోలు, సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్, పార్టీ శ్రేణులు నివాళులు





ఉరవకొండ, ఆగష్టు 7 (అనంత ప్రభ)

ఉరవకొండలో బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఎస్. శివన్నకు గురువారం ఉరవకొండలో ఆత్మీయులు, కుటుంబసభ్యులు, సీపీఐ, సీపీఎం, టిడిపి, వైయస్సార్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, వివిధ ప్రజా సంఘాల శ్రేణులు, కమ్యూనిస్టు భావజాల ప్రియులు, అంతిమయాత్రలో పాల్గొని ఘనంగా తుది వీడ్కోలు పలికారు. ఉదయం 10 గంటలకు ఇంటి వద్ద ప్రారంభమైన అంతిమయాత్ర పట్టణంలో పలు ప్రాంతాల గుండా కొనసాగింది. శివన్న అమర హై, ఆయన యొక్క ఆశయాలను కొనసాగిస్తామంటూ పార్టీ శ్రేణులు నినాదాలు ఇస్తూ అంతిమ యాత్రలో పాల్గొన్నారు. కమ్యూనిస్టు శ్రేణులు, అభిమానులు అశ్రు నయనాల మధ్య శివన్న అంత్యక్రియలను నిర్వహించారు. అంతకుముందు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, సిపిఐ పార్టీ అనుబంధం మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, అధ్యక్షులు పార్వతీ ప్రసాద్ కామ్రేడ్ శివన్న భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీకి శివన్న చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ అంతిమయాత్ర కార్యక్రమంలో , పార్టీ నాయకులు చెన్నారాయుడు, సుల్తాన్, రమణ, శ్రీధర్, వెంకటేశులు, గన్నే మల్లేష్,పురిడి తిప్పయ్య, వనజాక్షి, వన్నూరమ్మ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు ఏఐటియుసి అనుబంధ కార్మిక సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నేతన్నల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి



యాడికి, ఆగష్టు 7 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ అధ్యక్షతన నాయకులు, చేనేతలు పూలమాలలు వేసి జాతీయ చేనేత దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, చేనేత కార్మికులు మాట్లాడుతూ దేశంలోను, రాష్ట్రంలోను వ్యవసాయం తరువాత రెండవ అతిపెద్ద రంగమైన చేనేత వృత్తిపై చేనేత కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని, కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతపై జీఎస్టీ వేసి కార్మికుల నడ్డి విరిచారన్నారు. చేనేతకు బడ్జెట్లో అరకొర కేటాయింపుతో అభివృద్ధి లేక చేనేత కార్మికులు నేసిన చీరలకు గిట్టుబాటు ధరలు లేక వలసలు, ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు, వారి పిల్లలను చేనేత వృత్తిలో కొనసాగించలేక పోతున్నారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర బడ్జెట్లో చేనేతకు ఐదువేల కోట్లు, రాష్ట్రంలో వెయ్యి కోట్లు కేటాయించాలి. చేనేతపై పూర్తిగా జీఎస్టీని రద్దు చేయాలని, నేతన్న భరోసా రూ.25,000లు చేనేతలకు వెంటనే బ్యాంకులో వారి ఖాతాలో జమ చేయాలన్నారు. అదేవిధంగా ఇల్లులేని చేనేత కార్మికులకు 3 సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలి. చేనేతలకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి చేనేత కార్మికులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, చేనేత రాష్ట్ర కమిటీ సభ్యులు మాయకుంట్ల మోహన్, చేనేత మండల కార్యదర్శి బందారు రాఘవ, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి బషీర్ అహ్మద్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, సిపిఐ సీనియర్ నాయకులు గరిడి శివన్న, నబి రసూల్, చేనేత కార్మికులు ఆదినారాయణ, వేల్పుల శీనా, చిన్న సంజీవులు, తిరుపతయ్య, హనుమంతురెడ్డి, సూరి, హాజీపీరా తదితరులు పాల్గొన్నారు

## అర్హత ఉన్న ప్రతి చేనేతకు రూ.25వేల సాయం అందుతుంది



ధర్మవరం, ఆగష్టు 7 (అనంత ప్రభ)

అర్హత ఉన్న ప్రతి చేనేత కార్మికునికి నేతన్న నేస్తం కింద త్వరలో రూ.25 వేల సాయం అందుతుందని ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్, జనసేన నేత మధుసూదన్ రెడ్డి మరియు పుట్టపర్తి జిల్లా కలెక్టర్ చేతన్, ధర్మవరం ఆర్డీవో మహేష్ లతో కలిసి శ్రీరామ్ పాల్గొన్నారు. ముందుగా కదిరి గేట్ వద్ద గల నేతన్న విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం ప్రత్యేకంగా సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు, చేనేత, జౌళీ శాఖ అధికారులు, చేనేతలు, పట్టుచీరల వ్యాపారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం ఖచ్చితంగా నెరవేరుస్తుందన్నారు. చేనేత దినోత్సవం సందర్భంగా మగ్గం ఉన్న ప్రతి ఇంటికి 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఉంటుందన్నారు. అది కూడా నెల రోజులకు ఖచ్చితంగా బిల్లు వచ్చేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. నెల కంటే ఎక్కువగా సమయం తీసుకుంటే బిల్లుల్లో మార్పు వచ్చి చేనేతలకు నష్టం వస్తుందన్నారు. అన్నికంటే ముఖ్యంగా నేతన్న నేస్తం కింద రూ.25వేల సాయం అందించాలని మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారన్నారు. తాను ఎక్కడికి వెళ్లినా, మీ సమస్య- మాబాధ్యత కార్యక్రమంలో కూడా ఎక్కువగా ఈ విషయం మీదనే విజ్ఞప్తులు వచ్చాయన్నారు. చేనేత దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం చేసిన ప్రకటన శుభవార్త లాంటిదన్నారు. అయితే గతంలో లాగా పది వేలు ఇస్తేనే 24 వేల రూపాయలు ఇచ్చే పద్ధతి ఉండకూడదన్నారు. ప్రస్తుతం 10వేల మందిని అర్హులుగా గుర్తించారన్నారు. ఇందులో అనర్హులు ఎవరైనా ఉన్నారేమో అన్నది పరిశీలించాలన్నారు. అనర్హులకు వచ్చినా ఫర్వాలేదు కానీ.. అర్హత ఉండి కూడా పథకం రాలేదని ఏ ఒక్క చేనేత కార్మికుడు కూడా బాధపడకూడదన్నారు. మరోవైపు చేనేతలకు కష్టం కొత్తగా నేర్పించాల్సిన పని లేదన్నారు. అయితే వారి కష్టానికి తగిన విధంగా ప్రతిఫలం రావడం లేదన్నారు. చేనేత వృత్తిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సాంకేతికత అవసరమని అభిప్రాయపడ్డారు. ఇప్పుడు కొత్తగా చిప్ జాకార్డులు వస్తున్నాయని.. వీటిని కార్మికులకు అందించగలిగితే.. మరమగ్గాలకు ధీటుగా వేగంగా చీరలు తయారు చేయగలుగుతారన్నారు. వీటిపై మంత్రి సత్యకమార్ పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలో చేనేతలకు మంచి రోజులు వచ్చాయన్నారు. నేత కార్మికులకు జీఎస్టీ తగ్గిస్తాం.. నేతన్నలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్, ఐదు శాతం జీఎస్టీ మినహాయింపు, త్రిఫ్ట్ నిధులు మంజూరవుతున్నాయన్నారు. జనసేన నేత మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ధర్మవరంలో చేనేతలకు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా కృషి చేసామన్నారు. చేనేతలు బాగుంటేనే ధర్మవరం బాగుంటుందన్నారు...


## వర్షం కోసం రామాయణం పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు



శింగనమల, ఆగష్టు 7 (అనంత ప్రభ)

మండలం పరిధిలోని గోవింద రాయునిపేట గ్రామంలో.ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర లో పూజలు చేసి భక్తి శ్రద్ధలతో వర్షం కోసం గ్రామ భజనతో కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రైతులు గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలో దాదాపుగా మూడు నెలల నుంచి వర్షాలు లేకపోవడంతో గతంలో విరాటపర్వం కార్యక్రమం నిర్వహించారు ఉదయం నుండి రాత్రి వరకు భజన అన్నదానం కార్యక్రమం నిర్వహించారుమరుసటి రోజు వర్షం పడడంతో గ్రామస్తులలో ఆనందం వెల్లువెత్తింది ఆ రోజు నుంచి ఈరోజు వరకు వర్షాలు పడకపోవడంతో రామాయణం పుస్తకము చదివించి తమ గ్రామానికి తెచ్చుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించి వరుణదేవుడు కనికరిస్తారని నమ్మకం అన్నారు తమ పూర్వీకులు కూడా ఇదే పద్ధతిని పాటించేవారని తెలిపారు కార్యక్రమం ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు ప్రజలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహా, నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



ఆత్మకూరు, ఆగష్టు 7 (అనంత ప్రభ)

కనగానపల్లి మండలం కోనేటినాయుని పాళ్యం గ్రామానికి చెందిన విజయమోహన్ రెడ్డి వివాహానికి రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించారు. ఆత్మకూరు మండలం రంగంపేట గ్రామానికి చెందిన రోహిత్ రెడ్డి వివాహ నిశ్చితార్థం కార్యక్రమం ధర్మవరం పట్టణ పరిధిలోని ఫంక్షన్ హాల్ జరగ ఈ కార్యక్రమానికి రాప్తాడు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సెలూన్ షాప్ లకు 200 యూనిట్ల ఉచిత కరెంటు ను ప్రకటించిన కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటాం



ఆత్మకూరు, ఆగష్టు 7 (అనంత ప్రభ)

రాష్ట్ర కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణ లకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణుల సెలూన్ షాపులకు 150 యూనిట్ల నుండి 200 యూనిట్ల ఉచిత కరెంటుకు అందించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నూతన నిర్ణయం పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు , విద్యుత్ శాఖ మంత్రివర్యులకు నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు 200 యూనిట్లు ఉచిత కరెంట్ ను ప్రకటించడంపై రాష్ట్ర నాయి బ్రాహ్మణులు ఎంతగానో రుణపడిఉన్నామని రాష్ట్ర టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆత్మకూరు ఆనంద్ గురువారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గొరిదిండ్ల లో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం



ఆత్మకూరు, ఆగష్టు 7 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల పరిధిలోని గొరిదిండ్ల గ్రామంలో గురువారం రోజున మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని రాప్తాడు శాసన సభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు ప్రభుత్వ సచివాలయ అధికారులు మరియు తెదేపా నాయకులు హాజరై గ్రామంలోని ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని వినతి పత్రాలను స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మండల తెదేప నాయకులు గ్రామ ప్రజలు హాజరయ్యారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ఉపవాస దీక్ష.



ఉరవకొండ, ఆగష్టు 7 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలోని హరిజన హాస్టల్ ఆవరణంలో దళితల కుకళ్యాణమండపం నిర్మించాలని గురువారం ఉపవాస దీక్ష చేపట్టారు. హరిజన హాస్టల్ ప్రాంగణంలో ఆనంద రాజు దీక్షకు పలువురు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్, గుర్రం రామాంజనేయులు, ముత్తు వీరస్వామి, మోపిడి వన్నూరు స్వామి, కుమార్ స్వామి ,చంద్ర, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

AP 4PG 08 08 2025 FRIDAY qxp_Layout 1 08-08-2025 05:45 AM Page 3



# దేశం కోసం మనలో ఒక్కడు... లఘు చిత్రం.. సంతోష దగ్గ విషయం కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు...

కళ్యాణదుర్గం, ఆగష్టు 7 (అనంత ప్రభ)
నేడు సమాజంలో జరుగుతున్న అనేక ఆందోళనలు యువత ఎదుర్కొంటున్న సమస్యలను అందరికీ అర్థ-మయ్యేలా యుద్ధ వీరుడు ఆర్మీ జవాన్ మురళి నాయక్ దేశానికి చేసిన సేవలపై దేశం కోసం మనలో ఒక్కడు లఘు చిత్రం ద్వారా ప్రజలకు తెలియజేయడం సంతోష దగ్గ విషయమని కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు పేర్కొన్నారు బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని ఎస్ వి జి ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యుద్ధ వీరుడు ఆర్మీ జవాన్ మురళి నాయక్ దేశానికి చేసిన సేవలపై గోపి దర్శకత్వంలో నిర్మించిన దేశం కోసం ఒక్కడు లఘు చిత్రాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో దుర్గం చారిటబుల్ ట్రస్ట్ లయన్ కంబాల తిమ్మారెడ్డి గారి సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్డిఓ వసంత బాబు కళ్యాణదుర్గం డివిజన్ డిఎస్పి రవిబాబు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఏ విధంగా ఎదుర్కొని వాటికి దూరంగా ఉండాలనే విషయాన్ని కళ్ళకు కట్టినట్టుగా ఈ లఘు చిత్రం డైరెక్టర్ గోపి వర్మ తెలియజేశారని పలువురు పేర్కొన్నారు దేశం కోసం మనలో ఒక్కడు ఈ లఘు




చిత్రం ఈనెల 15వ తేదీన విడుదల చేస్తున్నట్లు ఈ సందర్భంగా లఘు చిత్ర నిర్వాహకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు కళ్యాణదుర్గం డివిజనల్ డి.ఎస్.పి రవిబాబు పట్టణ సిఐ యువరాజు మాజీ సైనిక వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి లఘు చిత్ర దర్శకులు గోపి ఎన్ లయన్ కంబాల తిమ్మారెడ్డి పి ఆర్ డి అనంతపురం జిల్లా అధ్యక్షులు నిజవల్లి బాబు ఇతర దివ్యాంగ సంగాల నాయకులు అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 107 మంది పోలీసు పిల్లలకు రూ. 6,23,500/- ల మెరిట్ స్కాలర్ షిప్పులు (ప్రతిభా పురస్కారాలు) అందజేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం, ఆగష్టు 7 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లాకు చెందిన పోలీసు పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ గౌరవ రాష్ట్ర డి.జి.పి శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులు మేరకు 2024-25 సం., ప్రతిభా పురస్కరాలు (మెరిట్ స్కాలర్ షిప్పులను) అందజేసిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ పదవ తరగతి, ఇంటర్ , ఎంటెక్, ఎంబిఏ లలో మంచి మార్కులు సాధించిన 107 మంది పోలీసు పిల్లలకు మొత్తం రూ. 6,23,500/- ల విలువ చేసే చెక్కులను జిల్లా పోలీసు సంక్షేమ నిధి నుండీ ప్రోత్సహకాలు మరియు ప్రశంసా పత్రాలు ఎస్పీ గారు అందజేశారు.

స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ గారు మాట్లాడారు. పోలీసు పిల్లల ప్రతిభను గుర్తించడంతో పాటు పోలీసు కుటుంబాలను గౌరవించాలనే మెరిట్ స్కాలర్ షిప్పులు అందజేస-్తున్నాం. పోలీసు పిల్లలు 2024-25 సం.లో చక్కగా చదివి మంచి మార్కులు సాధించి ప్రతిభా పుర-స్కారాలు అందుకోవడం ప్రశంసనీయం. మున్ముందు



కూడా చదువుల్లో రెట్టింపు కృషి చేయాలి. లక్ష్యం చేరే వరకు అలసత్వం వద్దు. పట్టుదల, కృషి ముఖ్యం. సమాజంలో మంచి పౌరులుగా తయారు కావాలి. ఇతర పిల్లలకు స్ఫూర్తినిచ్చే విధంగా చదువులో రాణించడమే కాకుండా నిజజీవితంలో కూడా కూడా ఆదర్శంగా నిలవాలి. పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించడంలో తల్లిదండ్రులు నిరంతరం కష్టిస్తున్నారు. పిల్లలు కూడా తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి అభివృద్ధికి బాటలు వేసుకోవాలి. సమాజంలో ఇతర పిల్లలకు ఏమాత్రం తీసిపోని విధంగా పోలీసు పిల్లలు ఎదగాలి. నైపుణ్యాలు, పరిజ్ఞానాన్ని పెంపొందించుని ఇష్టంతోనే ఏ రంగంలోనైనా రాణించాలి. ఏరంగంలో రాణించాలన్నా చదువులు ముఖ్యం. తల్లిదండ్రులు ఎల్లప్పుడూ పిల్లల పట్ల బాధ్యతతో ఉండటంతో పాటు త్యాగాలు కూడా చేస్తున్నారు. ఎంత ఉన్నత హెూదాలు, స్థాయిలకు వెళ్లినా... ఖండాలు దాటినా తల్లిదండ్రులను మరవకండి. శేష జీవితంలో తల్లిదండ్రులను బాగా చూసుకోండి.

ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు ధరణీ కిశోర్, దేవానంద్, వంశీకృష్ణ, హరినాథ్ , ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్, రాముడు, ఎస్పీ సిసి ఆంజనేయప్రసాద్ , జిల్లా పోలీసు కార్యాలయం బి సూపరింటెండెంట్ ప్రసాద్, ఆర్ ఎస్ ఐ బాబ్జాన్ , పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ రాష్ట్ర సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసుల నాయుడు, లక్ష్మినారాయణ, జి.టి సరోజ, పోలీసు పిల్లలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

# జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత వస్త్ర పరిశ్రమ కష్ట నష్టాలు -రిటైర్డ్.డి.యమ్.ఓ.ఆప్కో ప్రెసిడెంట్.ఏ.వి.రమణ.

అనంతపురం, ఆగష్టు 7 (అనంత ప్రభ)
అనంతపురంఈరోజు అనంతపురం ప్రెస్ క్లబ్ నందు జాతీయ చేనేత దినోత్సవంసందర్భంగా పత్రిక ముకంగా రిటైర్డ్ డి.యమ్.ఓ.ఆప్కో ప్రెసిడెంట్ ఏ.వి.రమణ గారు తమ చేనేత వృత్తులకు జరుగుతున్న అన్యాయం పైన వివరాలు తెలుపుతూ,గత కేంద్ర ప్రభుత్వం భారత ప్రధాని మోదీ నాయకత్వాన 11వ జాతీయ చేనేత దినోత్సవం ఆగష్టు 7న ఘనంగానే జరుగనుంది. అయితే చేనేతల జీవితాలు అంత ఘనంగా నడుస్తున్నాయా అన్నది అతి పెద్దప్రశ్న. మరోవైపు "వికసిత్ భారత్" నినాదం బలంగా వినిపిస్తోంది. మరైతే, నేతన్నల జీవితాలు ఆ విధంగా మూడు పువ్వులు -ఆరు కాయలుగా వికసిస్తున్నాయా? యావత్ ప్రపంచంలోనే భారత్ మూడో ఆర్థిక శక్తిగా రూపొందనున్నట్లు పాలకులు ప్రకటిస్తున్నారు. దేశ ఆర్థికశక్తి పెరిగిపోతోన్న స్థాయికి నేతన్నల ఆర్థికస్థాయి కూడా పెరగాలి కదా! అందుకు భిన్నంగా వీరి ఆర్థికస్థితి ఎందుకు దిగజారిపోతోంది? ఆకలి చావులకు ఎందుకు బలైపోతున్నారు? అప్పులపాలై, అక్రమ వడ్డీలు చెల్లించలేక, వడ్డీ వ్యాపారుల ఆగడాలు తట్టుకోలేక, ఎందుకు అవమానాల పాలౌతున్నారు? ఆత్మహత్యలకు సిద్ధపడుతున్నారు?
ఇట్టి పరిస్థితులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా దిగువ కనీస కోర్కెలు నెరవేరవలసిందిగా చేనేతలు విజ్ఞప్తి చేస్తున్నారు.

1) కేంద్ర ప్రభుత్వ వార్షిక (2025-26) బడ్జెట్ మొత్తం 46 లక్షల కోట్ల రూపాయల్లో కేవలం 200 కోట్ల రూపాయలు మాత్రమే చేనేతకు కేటాయించారు. దేశవ్యాపితంగా 45 లక్షల మగ్గాలు వున్నట్లుగా కేంద్రం లెక్కలు తెలుపుతున్నాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన బడ్జెట్లో 2500 కోట్ల రూపాయలు కేటాయిస్తే, దాన్ని తప్పుపట్టిన బిజెపి ఎం.పి లు తాము అధికారంలోకి వస్తే 5000 కోట్ల రూపాయలు కేటాయిస్తామన్నారు. కానీ గత 11 సంవత్సరాల పరిపాలనలో కూడా ఈ ప్రభుత్వ కేటాయింపులు 5వేల కోట్ల రూపాయలకు చేరుకోలేదు. కనుక కేంద్ర బడ్జెట్లో చేనేతకు 20,000 కోట్ల రూపాయలు కేటాయించాలి.




2) మూలిగే నక్కపై తాటికాయపడిన చందంగా చేనేతకు వినియోగించే చిలప నూలుపైన 5శాతం జి.ఎస్.టి. విధిస్తున్నారు. తత్ఫలితంగా చేనేత వస్త్రాల ధరలు పెరిగిపోయి మార్కెట్లో నిల్వ వుండి పోతున్నాయి. నిరుద్యోగం పెరుగుతోంది. కనుక జి.ఎస్.టి ని పూర్తిగా ఎత్తి-వేయాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 43 ప్రకారం ప్రభుత్వాలు కుటీర పరిశ్రమలను ప్రోత్సహించాలి, అందుకు విరుద్ధంగా పన్నులు విధించి దెబ్బతీస్తారా?
3) 1985లో రూపొందించిన 11 రకాల వస్త్రాల చేనేత రిజర్వేషన్ చట్టాన్నిఖచ్చితంగా అమలు పరచాలి. ఉల్లంఘించిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
4) చేనేతకు వినియోగించే చిలప నూలు ఉత్పత్తిని నూలు మిల్లులు తమ మొత్తం ఉత్పత్తిలో 50% ఉత్పత్తి చెయ్యాలన్న నిబంధనను ఖచ్చితంగా అమలు జరిపించాలి. తద్వారా చిలప నూలు ధరలు పెరగకుండా నిరోధించాలి
5)తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకూ "అన్నదాత సుఖీభవ" పథకం కింద యేడాదికి 20,000 రూపాయలు చెల్లించడంలో భాగంగా రూ || 7,000/- లు వారి వారి ఖాతాలలో జమచేసింది. మొత్తం రూ || 20,000/- లలో రూ || 6,000/- లు కేంద్రం పి.ఎం. కిసాన్ పథకం కింద భరించనుంది. అదేవిధంగా చేనేత కార్మికుడికి కూడా కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ || 6,000/- లు ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వం అందించాలి. రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం వలె "నేతన్న నేస్తం" పథకం కింద రూ || 24,000/- లు సంవత్సరానికి అందించే పథకాన్ని కొనసాగించాలి. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గత వై.ఎస్.ఆర్. ప్రభుత్వ పథకాన్ని ఎందుకు నిలిపివేసింది? గత ప్రభుత్వం
కన్నా మరింత సంక్షేమాన్ని ప్రజలకు అందచేస్తామంటున్న కూటమి ప్రభుత్వం ఉన్న పథకాన్ని ఊడగొట్టడం సబబేనా?
6) రైతాంగం పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి కనీస మద్దతు ధర కల్పించిన విధంగానే, చేనేత సహకర సంఘాల వద్ద గానీ, మాస్టర్ వీవర్ల వద్ద గానీ నిల్వ వున్న చేనేత వస్త్రాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కొనుగోలు చేసి నేతన్నలకు ఉపాధి సౌకర్యం కల్పించాలి. (మామిడిపండ్లు, పొగాకు కొనుగోలు చేసిన విధంగా)
7) చేనేతలకు రైతాంగానికి వలె రుణమాఫీ సౌకర్యం కల్పించి వారిని ఆత్మహత్యల నుండి, వడ్డీవ్యాపారుల దౌర్జన్యాల నుండి పరిరక్షించాలి.
8)ప్రభుత్వ అవసరాలకు (స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయలు మొ ||) చేనేత వస్త్రాలనే వినియోగించాలి.
9) చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వ బకాయిలను తక్షణమే చెల్లించాలి.
10) కేంద్రంలో హ్యాండ్లూమ్ బోర్డును పునరుద్ధరించాలి.
11) రాష్ట్ర ప్రభుత్వ వార్షిక బడ్జెట్ (2025-26) రూ ||2,50,000 కోట్లలో కనీసం రూ || 5,000 కోట్లు చేనేతలకు కేటాయించాలి.
12) టెక్స్టైల్స్ శాఖ నుండి విడగొట్టి చేనేతలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి.
13) చేనేతలకు గ్రామీణ ప్రాంతాలలో 5 సెంట్లు భూమిని కేటాయించి, అందులో హౌస్-కమ్ వర్కేడ్ను ప్రభుత్వం నిర్మించాలి.
14) నేతన్నలకు నెలకు సరిపడ నూలును సబ్సిడీ రేటుకు సప్లయ్ చేయాలి.

# చేనేత రంగాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం

ఐదవ పేజి తరువాయి

విద్యుత్ శాఖ అధికారులు నెల రోజులలోపు ఖచ్చితంగా బిల్లులు పంపేలా చూడాలి, ఆలస్యం అయితే బిల్లుల్లో తప్పులు వచ్చి చేనేతలకు నష్టం వాటిల్లుతుంది. అని పేర్కొన్నారు.
ప్రస్తుతం 10 వేల మంది అర్హులుగా గుర్తించారు. అయినా సరే ఎవ=ౖనా అర్హులైందీగా వదిలిపెట్టబడ్డారేమో అన్నది కూడా సమీక్షించాలని కోరుతున్నాం. చేనేత కుటుంబాల సమస్యలు వినేందుకు మా బృందం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది. ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే కృషిలో ఉంది అన్నారు.
జనసేన నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ %-% చేనేత కార్మికులకు కష్టం నేర్పించాల్సిన పని లేదు.. కానీ వారి కష్టానికి తగిన గౌరవం ఇవ్వాలి. ఇప్పుడున్న ప్రభుత్వం చేనేత అభివృద్ధికి కట్టుబడి పని చేస్తోంది. పాత కాలపు 24 వేల ఇన్స్టాల్‌మెంట్ విధానం అవసరం లేదు. ఈసారి నేరుగా రూ.25 వేలు అందించాలన్నదే మా పట్టుదల. అని స్పష్టం చేశారు. సాంకేతికత అనేది చేనేత రంగాన్ని మరింత బలోపేతం చేయగలదని మనం గుర్తించాలి. ఇప్పుడున్న చిప్ జాకార్డ్‌లు వలన మరమగ్గాలకు ధీటుగా చీరలు తయారీ సాధ్యం అవుతుంది. ఈ యంత్రాలను అందుబాటులోకి తేవడమై మంత్రి సత్యకుమార్ ప్రత్యేకంగా పరిశీలించాలి. అని కోరారు. ఇక కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో బీజేపీ మిత్రపక్షాల పాలనలో నేత కార్మికులకు మంచి రోజులు వచ్చాయని ఇద్దరు నేతలు అభిప్రాయపడ్డారు. ఉచిత విద్యుత్, ఐదు శాతం జీఎస్టీ మినహాయింపు, త్రిఫ్ట్ నిధుల మంజూరుతో పాటు చేనేత పునరుజ్జీవానికి కావాల్సిన అన్ని చర్యలూ వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.
ఈ సందర్భంగా ఉత్తమ చేనేత కార్మికులైన కాంతమ్మ, ఆంజనేయులు, ఈశ్వరయ్య, రామకృష్ణ తదితరులను ఘనంగా వారు సన్మానించారు.కార్యక్రమానికి ముందుగా ముఖ్య అతిధులు నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కరించారు.

ఈ కార్యక్రమంలో ధర్మవరం టిడిపి ఇంచార్జి పరిటాల శ్రీరామ్, జనసేన స్టేట్ జనరల్ సెక్రటరీ చిలకం మధుసూదన్ రెడ్డి, చేనేత జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ మురళి కృష్ణ, జాయింట్ డైరెక్టర్ కన్న బాబు, ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, జయ శ్రీ, ఎన్డీఏ కూటమి నాయకులు పరిశే సుధాకర్, కాటమయ్య, జింక చంద్ర, జింక రామాంజనేయులు, రాఘవ, ఓబులేసు, పోతుకుంట రాజు, చేనేత ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం పంపిణీ చేసే ఉపకరణాల ఎంపిక కోసం మెడికల్ అసెస్మెంట్ క్యాంప్

పుట్టపర్తి, ఆగష్టు 7 (అనంత ప్రభ)
కొత్తచెరువు మండల కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం పంపిణీ చేసే ఉపకరణాల ఎంపిక కోసం మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ ను నిర్వహించడం జరిగింది
ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప సారు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీ దేవరాజ్ సారు, సహిత విద్యా సమన్వయకర్త మరియు ఆలస్కో శ్రీ ఆనంద్ బాబు సారు హాజరయ్యారు.
కొత్తచెరువు మండల విద్యాశాఖ అధికారులు శ్రీ సోమశ-ేఖర్ నాయుడు సార్ మరియు శ్రీ జయచంద్ర సార్ ఈ కార్యక్రమానికి విచ్చేయడం జరిగింది.
జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ క్రిష్టప్ప గారు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాలు పంపిణీ కోసం నిర్వహిస్తున్నటువంటి ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు హితోపదేశం చేశారు.
సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీ దేవరాజు గారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు కల్పిస్తున్నటువంటి రకరకాలైనటువంటి పథకాలను సద్వియోగం చేసుకోవాలని అందులో భాగంగా ట్రాన్స్పోర్ట్ అలవెన్స్,ఎస్కార్ట్ అలవెన్స్, హెూమ్ బేస్డ్



అలవెన్స్,గర్ల్స్ స్టైపెండ్ మరియు ఉపకారణాల పంపిణీ,ఇంటి వద్దనే శిక్షణ మొదలగు కార్యక్రమాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశా-రు.
మండల విద్యాశాఖ అధికారులు శ్రీ సోమశేఖర్ నాయుడు గారు మాట్లాడుతూ భవిత సెంటర్లో నిర్వహిస్తున్నటువంటి ఫిజియోథెరపీ సేవలను తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని సూచించారు.
శ్రీ పి జయచంద్ర సార్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు భవిత కేంద్రంలో ఇస్తున్నటువంటి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశ-ారు.

# మామిడిపండుతో మిల్క్‌షేక్.. వెరీ

పాలు ఆరోగ్యానికి చాలా మంచిది. ఏకాలమైనా వీటిని తీసుకోవాల్సిందే. అయితే, ఎండాకాలంలో పాలని వేడిగా తీసుకునే బదులు చల్లగా తాగితే బావుంటుంది కదా. అందుకే బెస్ట్ సమ్మర్ స్పెషల్ 5 మిల్క్ షేక్స్ చూడండి. వీటిని మీ డైట్‌లో చేర్చుకోండి.

డేట్ వాల్‌నట్ మిల్క్ షేక్

కావాల్సిన పదార్థాలు..

6 ఖర్జూరాలు 1 టేబుల్ స్పూన్ ఎండు ద్రాక్ష, 5 వాల్‌నట్స్ 1 కప్పు చల్లని పాలు.
తయారీ విధానం.. గిన్నెలో ఖర్జూరం, వాల్‌నట్స్, ఎండుద్రాక్ష వేయాలి. అరకప్పు వేడి నీటిని పోసి వాటిని 15 నిమిషాల పాటు నానబెట్టండి. నీటిని తీసి డేట్స్, వాల్‌నట్స్, ఎండుద్రాక్షలు వేసి బ్లెండ్ చేయండి. 1 కప్పు చల్లని పాలని బ్లెండర్ పోసి బాగా కలపండి. అంతే డేట్ వాల్‌నట్ మిల్క్ షేక్ రెడీ.

యాపిల్ బనానా మిల్క్ షేక్..
కావాల్సిన పదార్థాలు..

1 చిన్న ఆపిల్, 1 అరటిపండు, అర టీస్పూన్ యాలకుల పొడి, 1 కప్పు పాలు, 1 టేబుల్ స్పూన్ తేనె.

తయారీ విధానం..

యాపిల్, అరటిపండు తొక్కని తీసి ముక్కలుగా కట్ చేసి బ్లెండర్‌లో వేయండి. ఇప్పుడు తేనె, యాలకుల పొడి కూడా వేయాలి. దీనంతటిని మెత్తగా మిల్క్‌షేక్‌లా అయ్యే వరకూ బ్లెండ్ చేసి సర్వ్ చేయడమే.

మ్యాంగో మిల్క్ షేక్..
కావాల్సిన పదార్థాలు..
1 మామిడి పండు 1 కప్పు పాలు, 5 జీడిపప్పులు, 1 టేబుల్ స్పూన్ తేనె, చిటికెడు కుంకుమ



పువ్వు, తయారీ విధానం..

ఇప్పుడు బ్లెండర్‌లో మామిడిపండు, పాలు, జీడిపప్పు, చక్కెర, కుంకుమపువ్వు వేయండి. మెత్తగా షేక్‌ల చేయండి. దీనిని గ్లాసులో పోసి మామిడి పండు ముక్కలతో గార్నిష్ చేయండి.

డ్రై ఫ్రూట్ మిల్క్ షేక్..

డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచిది. అందుకే, సమ్మర్‌లోనూ వీటిని షేక్స్‌లో వాడొచ్చు. అందుకోసం ఏమేం కావాలంటే..

10 జీడిపప్పులు, 5 బాదంపప్పులు, 5 పిస్తా పప్పులు 1 టీ స్పూన్ నానబెట్టిన ఎండుద్రాక్ష, 1 కప్పు పాలు 2 టీ స్పూన్ చక్కెర మీరు మరింత హెల్దీగా తాగాలనుకుంటే తేనె కూడా తీసుకోవచ్చు. చిటికెడు కుంకుమపువ్వు.
తయారీ విధానం.. ఓ గిన్నెలో జీడిపప్పు, బాదం, పిస్తా వేసి పావు కప్పు పాలు పోసి 10 నిమిషాలు నాననివ్వండి. ఇప్పుడు మిగిలిన పాలతో కలిపి బ్లెండ్ చేయండి. ఇప్పుడు కుంకుమపువ్వు, తేనె కూడా వేసుకి మెత్తగా మిల్క్ షేక్ చేసుకోండి. అంతే టేస్టీ మిల్క్ షేక్ రెడీ అయినట్లే.

# వేసవి తాపాన్ని తగ్గించి చల్లగా ఉంచే సూపర్ ఫుడ్స్



సూర్యుడి నెత్తి మీదకు చేరి చెమటగా మారి నాట్యమాడేస్తున్నాడు. వేసవి ఉక్కపోత నుంచి బయట పడటం చాలా కష్టం. కొంతమందికి అయితే చెమటలు కారుతూనే ఉంటాయి. ఫ్యాన్, ఏసీ, కూలర్ ముందే కూర్చుని సేద తీరతారు. చల్లని ఐస్ క్రీమ్స్, డ్రింక్స్ తాగితే పొట్ట కూడా హాయిగా ఉంటుంది. కొన్ని ఆరోగ్యకరమైన ఆహారాలు ఈ వేసవిలో శరీరానికి సరిపోకపోవచ్చు. కానీ కొన్ని మాత్రం శరీరాన్ని చల్లగా ఉంచుతాయి. వేడిని సహజంగా తగ్గించడంలో మీకు సహాయపడే కొన్ని సూపర్ ఫుడ్స్ ఇవే. వీటిని తీసుకుంటే మండే ఎండలో కూడా చల్లగా ఉండవచ్చు.

- ఖుస్ గడ్డి నుంచి తయారు చేసేది ఖుస్ షర్బత్. ఇది మిమ్మల్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. అధిక వేడి వల్ల కళలు ఎర్రగా మంటలు అనిపిస్తాయి. ఆ ఫీలింగ్ తగ్గాలంటే ఖుస్ షర్బత్ తాగాల్సిందే.

- శరీరాన్ని చల్లబరిచే మరొక అద్భుతమైన పదార్థం సబ్జా. ఒక బాటిల్ నీళ్ళలో సబ్జా గింజలు వేసుకుని తాగుతూ ఉంటే చాలా బాగుంటుంది.

- కోకుమ్ జ్యూస్ తాగితే శరీరంలోని వేడి, మంట తగ్గించడానికి ఇదొక గొప్ప మార్గం. శరీరాన్ని చల్లబరుస్తుంది. నిర్జలీకరణాన్ని తగ్గిస్తుంది. వడదెబ్బ నుంచి రక్షణగా నిలుస్తుంది.

- బార్లీ నీరు నిర్జలీకరణాన్ని నివారించడంలో సహాయపడుతాయి. పుదీనా, కొత్తిమీర ఆకులు శరీరంలోని వేడిని తొలగిస్తాయి. శరీరంలోని వ్యర్థాలను తొలగించేస్తాయి.

ఇవి మీకు చల్లదనాన్ని మాత్రమే కాదు ఆరోగ్యాన్ని ఇస్తాయి. వేసవిలో ఈ ఉత్తమమైన ఆహారాలు చాలా తేలికగా ఉంటాయి. మిమ్మల్ని రిఫ్రెష్ గా ఉంచుతాయి. వేడిని దూరం చేస్తాయి. ఇవే కాదు కాలానుగుణమైన పండ్లు, కూరగాయలు తీసుకుంటే దాహాన్ని తీర్చేస్తాయి. ఇవే కాదు కొబ్బరి నీళ్ళు, పుచ్చకాయ, మజ్జిగ, కొత్తిమీర ఆకులు, పుదీనా ఆకులు, కీరదోస తీసుకున్నా మంచిది. కొబ్బరి నీళ్ళు తీసుకోవడం వల్ల శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ ని తిరిగి భర్తీ చేస్తుంది. తక్షణ శక్తిని అందిస్తుంది.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-ువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-ున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉ ంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోషన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉ ంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com